**Series : AQ@QA**

**SET-4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **11**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **8** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని. కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఆ సమయంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

*

# తెలుగు

# TELUGU

సమయం : *2* గంటలు
*Time allowed : **2** hours*

మొత్తం మార్కులు : *40*
*Maximum Marks : **40***

**General Instructions :**

1. This Question paper contains **4** sections. **A, B, C** and **D**. All Questions are compulsory and to be written in answer sheet only. (Must write answers to the questions of all sections).
2. Section **A** has **1** Question with **5** inner questions. Attempt all **5** Questions. **(10 marks)**
3. Section **B** has **1** Question with internal choice. Attempt any **one (1)** Question. **(4 marks)**
4. Section **C** has **4** Questions with internal choice. Attempt all **4** Questions. **(8 marks)**
5. Section **D** has **6** Questions with internal choice. Attempt all **6** Questions. **(18 marks)**
6. Read the instruction given in the main question before writing the answer.

*

సూచనలు :

1. ఈ ప్రశ్నా పత్రం **ఎ, బి, సి** మరియు **డి** అనే **4** విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. **'ఎ'** విభాగంలో ఒక ప్రశ్నలో **ఐదు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. **(10 marks)**
3. **'బి'** విభాగం అంతర్గత ఎంపికతో ఒక ప్రశ్నను కలిగి ఉంటుంది. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి. **(4 marks)**
4. **'సి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **నాలుగు** ప్రశ్నలు ఉంటాయి. **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. **(8 marks)**
5. **'డి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఆరు** ప్రశ్నలు ఉంటాయి. **ఆరు** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. **(18 marks)**
6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా చదవండి.

## భాగం – 'ఎ'

1. కింది **అపరిచిత** గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను రాయండి. **2 × 5 = 10**

ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల ఆధునికాంధ్ర సాహితీ లోకంలో అనేక నూతన ప్రక్రియలు వెలిసాయి. తెలుగు సారస్వతంలో వచన సాహిత్యంపై ఈ ప్రభావం బాగా కనిపిస్తుంది. వచన వాఙ్మయ ప్రక్రియల్లో వ్యాసం ప్రధానమైనది. ఇది ఇతర సాహిత్యాల్లోలాగా తెలుగు సాహిత్యంలోనూ దినదిన ప్రవర్ధమానమై మూడుపువ్వులూ, ఆరుకాయలుగా రూపురేఖలు దిద్దుకొని, సంపూర్ణత్వాన్ని సంతరించుకొని సుస్థిరమైన స్థానం సంపాదించుకుంది. వ్యాసం అంటే వివరించి చెప్పడం అని అర్థం. వ్యాసం విషయ ప్రధానమైన వచన ప్రక్రియ. స్పష్టతకు తావిస్తూ, విషయాన్ని వివరిస్తూ రచించే వచన ప్రక్రియ వ్యాసం. ఇందులో విశ్లేషణకు ప్రాధాన్యం ఉంటుంది.

వ్యాసం అనే పదం ఆంగ్లంలోని "ఎస్సే" కు సమానార్థకంగా వ్యవహరిస్తున్నాం. ప్రపంచంలో మొట్టమొదటి వ్యాసం రాసినవాడు మౌటేన్గ్ (Moutangne). ఇతడు ఫ్రెంచి రచయిత. ఇతని వ్యాసం 1571 లో వెలువడింది. మౌటేన్గ్ తాను రాసిన వచన రచనకు ఫ్రెంచి భాషలో 'ఎస్సై' అని పేరు పెట్టాడు. ఆ పదానికి ప్రయత్నం, పరిశీలన అని అర్థాలున్నాయి. ఫ్రెంచి భాషాపదం అయిన 'ఎస్సై' ఆంగ్లంలో 'ఎస్సే' (Essay) గా స్థిరపడింది. 1885 లో బహుజనపల్లి సీతారామాచార్యులు గారి "శబ్దరత్నాకరం" లో వ్యాసానికి విరివిగా ఏదేని ఒక విషయాన్ని గూర్చి రాయడం అనే అర్థం ఇచ్చారు. సంస్కృత భాషలో వ్యాసం అంటే విస్తారం, విగ్రహం అనే అర్థాలు చోటు చేసుకున్నాయి. ఆంగ్లంలో 1597లో వ్యాస ప్రక్రియ ప్రారంభమైంది. తెలుగులో మాత్రం ఈ వ్యాస ప్రక్రియ 1860లో ఆరంభమైంది. తెలుగులో మొట్టమొదటి వ్యాసాన్ని సామినేని ముద్దు నరసింహనాయనిగారు రాశారు. సామినేనివారు రాసిన వ్యాసాల్ని 1862లో ఆయన కుమారుడు

రంగ ప్రసాద్ నాయని గారు "హితసూచిని" పేర ముద్రించారు. తన వ్యాసాన్ని ముద్దు నరహింహనాయని గారు "హితవాది" పత్రికలో ప్రచురించారు. సామినేని తన రచనలను వ్యాసం అని కాక "ప్రమేయం" అని పేర్కొన్నారు. ప్రమేయం అంటే తెలుసుకోదగింది, కొలవదగింది అనే అర్థాలు ఉన్నాయి. ఒక విషయాన్ని పరిమితంగా తెలుసుకోవడం, తక్కువగా రాయడం అనే అర్థంలో నాయని గారు "ప్రమేయం" అని పేరు పెట్టారు.

**ప్రశ్నలు :**

(i) వ్యాసం అంటే ఏమిటి ? దీనిలో దేనికి ప్రాధ్యాన్యత ఉంటుంది ?

(ii) మొదటి వ్యాసాన్ని రాసిందెవరు ? ఆంగ్లంలో వ్యాస ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమైంది ?

(iii) తన రచనకు ప్రమేయం అని పేరు పెట్టినదెవరు ? ప్రమేయమంటే అర్థం ఏమిటి ?

(iv) శబ్దరత్నాకరాన్ని రాసిందెవరు ? దానిలో వ్యాసానికున్న అర్థం ఏమిటి ?

(v) తెలుగులో వ్యాసప్రక్రియ ఎప్పుడు ప్రారంభమైంది ? తెలుగులో మొదటి వ్యాసాన్ని రాసిందెవరు ?

## భాగం – 'బి'

2. కింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **4 × 1 = 4**

విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న శేఖర్, కరోనా నివారణా చర్యలను గురించి వివరిస్తూ, తూర్పుగోదావరి జిల్లా కాకినాడ గౌతమబుద్ధ విద్యానికేతన్‌లో చదువుతున్న తన మిత్రుడు శరత్ కు రాసినట్లుగా లేఖ రాయండి.

లేదా

వివేకానందా పబ్లిక్ స్కూల్, విజయవాడలో చదువుతున్న మానస తన పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ, అనంతపురంలోని సావిత్రిబాయి బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న మిత్రురాలు మేఘనకు రాసినట్లుగా లేఖ రాయండి.

## భాగం – 'సి'

3. కింది పద్యపాదానికి గణ విభజన చేసి, ఏ పద్యపాదమో తెలిపి, యతి స్థానాన్ని గుర్తించి సమన్వయం చేయండి. **2 × 1 = 2**

    "ఇది నాదేశము నన్నుగన్నయది నా యీ దేశ సౌభాగ్య సం"

4. సంధులకు చెందిన కింది పదాలలో **ఒక దానిని** విడదీసి సంధి పేరు, సూత్రం రాసి వివరించండి. **2 × 1 = 2**

    (i) నిట్టూర్పు

    (ii) ఇవ్విధము

5. సమాసములకు చెందిన కింది పదాలలో **ఒక దానికి** విగ్రహ వాక్యం రాసి, సమాసం పేరు లక్షణం రాయండి. **2 × 1 = 2**

    (i) మహాత్ముడు

    (ii) కోపాగ్ని

6. కింది వానిలో **ఒక దానిని** గురించి అడిగిన విధంగా జవాబులు రాయండి. **2 × 1 = 2**

    (i) మేఘుడంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాడు.
    లోకోపకర్తలకిది సహజ గుణము. – ఈ వాక్యము ఏ అలంకారమునకు చెందినదో తెలిపి, దాని లక్షణం రాయండి.

    (ii) క్రమాలంకార లక్షణమును రాసి, ఉదాహరణతో వివరించండి.

## భాగం – 'డి'

7. కింది వానిలో **ఒక ప్రశ్నకు** సమాధానాన్ని రాయండి. **3 × 1 = 3**

   (i) మహిళావరణం రచయిత్రులు ఏయే రంగాలకు చెందిన స్త్రీల వివరాలను సేకరించాలనుకున్నారు ?

   (ii) "ఆ కుర్రవాడి బతుకుమీద కూడా ఓ ప్రయత్నం చేయాలని సంకల్పించాను" అన్న వృద్ధుడు ఏం ప్రయత్నం చేశాడు ? దాని ఫలితం ఎలా ఉంది ?

8. కింది వానిలో **ఒక వాక్యానికి** సందర్భసహిత వ్యాఖ్యను రాయండి. **2 × 1 = 2**

   (i) శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్లు ఆ తర్వాతే ------- ఇదీ మన సమాజ విధానం.

   (ii) మీ రెక్కడున్నా, నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

9. కింది వానిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థాన్ని రాయండి. **4 × 1 = 4**

   (i) వేద పురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
   త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
   య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మనిపిల్చె హస్తసం
   జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

   (ii) తన చూపంబుధి మీదజూచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
   చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తో
   క నభోవీథికి బెంచి యంఘ్రు లిటియంగా బెట్టి బిట్టూది గ్ర
   క్కున నక్కొండ యడంగంద్రొక్కి వయికిం గుప్పించి లంఘించుచోన్.

10. కింది వానిలో **ఒక వాక్యానికి** సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి. **2 × 1 = 2**

(i) "నేను ఏ పాపాత్ముని ముఖంబు నీక్షించితినో"

(ii) ప్రవాహ తరంగాలు ఆకాశానికెగిశాయి.

11. కింది వానిలో **ఒక ప్రశ్నకు** సమాధానాన్ని రాయండి. **3 × 1 = 3**

(i) మాణిక్యవీణ కవితా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

(ii) కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్నే శపించాలనుకున్నాడు కదా ! కోపం మనిషి విచక్షణను నశింపచేస్తుంది అనే అంశం గురించి రాయండి.

12. కింది వానిలో **ఒక ప్రశ్నకు** వ్యాస రూప సమాధానాన్ని రాయండి. **4 × 1 = 4**

(i) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(ii) రామరావణ యుద్ధాన్ని వివరించండి.

(iii) హనుమంతుని లంకాదహనాన్ని వర్ణించండి.

*